క్లుప్తంగా

నేడు వై.పాలెంలో మంత్రి సురేష్ పర్యటన

యర్రగొండపాలెం: రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం యర్రగొండపాలెంలో పర్యటించనున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి ఉదయం బలుదేరి ఇక్కడకు చేరుకుంటారని, అనంతరం పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై నేడు సమీక్ష

పెద్దదోర్నాల: రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం పెద్దదోర్నాలలో పర్యటించనున్నారు. స్థానిక మణికంఠ శేఖర్ నూతన కళ్యాణ మండపంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తారని తహసీల్దార్ వేణుగోపాలరావు తెలిపారు. అనంతరం పెద్దదోర్నాలలోని రెండో సచివాలయం పరిధిలో 5వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి తెలిపారు. సాయంత్రం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

రథసప్తమి వేడుకలకు మంత్రికి ఆహ్వానం



మంత్రి సురేష్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఈఓ శ్రీనివాసరెడ్డి

మార్కాపురం టౌన్: ఈనెల 28న మార్కాపురంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి రథసప్తమి వేడుకలు, రథోత్సవానికి హాజరు కావాలని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ఆలయ ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి ఆహ్వాన పత్రిక అందజేశారు. తిరుమల తరహాలో స్వామి వారి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రికి వివరించారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

మార్కాపురం: వసంత పంచమి సందర్భంగా గురువారం పట్టణంలోని వివిధ ఆలయాల్లో అమ్మవారికి పూజలు నిర్వహించారు. వాసవీ విద్యానికేతన్‌లో డైరెక్టర్ కె.రంగయ్య ఆధ్వర్యంలో సరస్వతి అమ్మవారికి పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఏవో రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ

దర్శి: స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా సీఐ జే రామకోటయ్య హాజరై మాట్లాడారు. సంఘ సేవకుడు జీవీ రత్నం, ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకట సుబ్బారావు, మండల బాధ్యులు, రిసోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.

సంచార పశువైద్యశాలతో పాడి రైతులకు మేలు



సంచార పశువైద్యశాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు

కురిచేడు: మండలంలోని రైతులు, పశుపోషకులు ఒకేఒక్క వైద్యశాలతో ఇప్పటి వరకు అనేక ఇబ్బందులు పడ్డారని, నేటితో ఆ కష్టాలు తీరినట్లేనని జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి అన్నారు. మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంచార పశువైద్యశాల వాహనాన్ని ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, అధికారులతో కలిసి స్థానిక పశువైద్యశాలలో గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భవ్య, తహసీల్దార్ నాగూల్‌మీరా, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీలు ఆవుల లక్ష్మీవెంకటరెడ్డి, బుల్లం వెంకటనర్సయ్య, కానాల శివారెడ్డి, కొలూరి నరసింహ, కృష్ణయ్య, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

స్కిప్పింగ్ విజేతలకు బహుమతుల పంపిణీ

దొనకొండ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల ఒంగోలు ఏబీఎం కళాశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. దొనకొండ కేజీబీవీ బాలికలు ఐదుగురు పాల్గొని విజేతలుగా నిలిచి 28వ తేదీ భీమవరంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్కిప్పింగ్ పోటీలకు ఎంపికయ్యారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, ఎంఈవో ఎస్.సాంబశివరావు చేతుల మీదుగా వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి అరుణ, జెడ్పీటీసీ ఎం.సుధాకర్, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, ఎంపీటీసీ జాన్‌మార్క్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు



దర్శిలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



కమలా హైస్కూల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి



దర్శిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి జీఎల్‌వీ ప్రసాద్



మార్కాపురంలో తిరంగా ఎగురవేస్తున్న సబ్ కలెక్టర్ సేథు మాధవన్



కంభంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు



అర్ధవీడులో జెండావందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



వై.పాలెంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు, అధికారులు



పెద్దదోర్నాలలో జెండా ఎగరవేస్తున్న తహసీల్దార్ వేణుగోపాలరావు

యర్రగొండపాలెం: వైపాలెం నియోజకవర్గంలో గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు, ఎమ్మార్సీలో ఎంఈవో పి.ఆంజనేయులు, పంచాయతీ కార్యాలయంలో ఈఓఆర్డీ రామసుబ్బారెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి.కోటయ్య, కేజీబీవీలో ఎస్‌వో ఎస్.తిరుమలదేవి, శాఖ గ్రంథాలయంలో కె.ఝాన్సీ, పెద్ద మసీదులో మౌలానా హిదాయతుల్లా, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, బీఆర్ అంబేడ్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ఆయా సంఘాలకు చెందిన నాయకులు పూలమలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కె.ఓబుల్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్.విజయకుమార్, జిల్లా ఎస్సీ సంఘం ప్రధాన కార్యదర్శి బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

త్రిపురాంతకం: స్థానిక రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, ఎమ్మార్సీ, వ్యవసాయ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. డిప్యూటీ తహసీల్దార్ భ్రమరాంబ, ఎంపీడీఓ మరియదాస్, సీఐ రాంబాబు, ఎస్సై వెంకటసైదులు, ఎంఈఓ కె.తులసిమల్లికార్జుననాయక్, ఏఓ నీరజ తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ దాసు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, పోలీసుస్టేషన్‌లో ఎస్సై సుధాకర్, ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ రాములు తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాలరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, అటవీశాఖ కార్యాలయంలో రేంజ్ అధికారి విశ్వేశ్వరరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ జవహర్‌లాల్‌నాయక్, పంచాయతీ కార్యాలయంలో ఈఓ మోహన్‌రావు జాతీయ జెండా ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని చాటిచెప్పారు.

పెద్దారవీడు: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలు, సచివాలయాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ కళాశాల చైర్మన్ నాదేళ్ల చంద్రమౌళి, హెచ్‌ఎంలు ఎన్ రామచంద్రారెడ్డి, ఝాన్సీలక్ష్మీబాయి, సర్పంచులు ఎంబీ రమణారెడ్డి, గుంటు గాలెమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు ఒద్దుల లక్ష్మీరెడ్డి, మూల సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాచర్ల: ఎంపీపీ షేక్.ఖాశింబి, ఎంపీడీఓ కె.కవితా చౌదరి, తహసీల్దార్ ఎం. దిలీప్‌కుమార్, వ్యవసాయాధికారి షేక్.అబ్దుల్ రఫీక్, ఎంఈవో కోటేశ్వరరావు తదితర అధికారులు మూడు రంగుల జెండాను ఎగరవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

అర్ధవీడు (కంభం): గణతంత్ర వేడులను గురువారం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మేడూరి వెంకట్రావు, జెడ్పీటీసీ చెన్నువిజయ, ఎంపీడీఓ వీరభద్రాచారి, తహసీల్దార్ రవిబాబు, అధికారులు వారి కార్యాలయాలు, సచివాలయాల్లో జెండావందనం నిర్వహించారు.

కంభం: మండలంలో గురువారం గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, సీఐ యం. రాజేష్, ఎస్సై నాగమల్లేశ్వర రావు, తహసీల్దార్ రవి, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డా. శివనాయక్, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ కె. రామిరెడ్డి, సర్పంచ్ పల్నాటి బోడయ్య, జెండావందనం చేశారు.

బేస్తవారిపేట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షురాలు గుంటి స్వప్న, మాజీ సైనికుల సంక్షేమ సంఘ కార్యాలయంలో బొల్లా బాలిరెడ్డి, తహసీల్దార్ కె. శాంతి, ఎస్సై మాధవరావు తదితరులు జెండాలను ఆవిష్కరించారు.

దర్శి నియోజకవర్గంలో ఘనంగా గణతంత్రదినోత్సవం

దర్శి: దర్శి నియోజకవర్గంలో గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దర్శి తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కార్యాలయంలో సీనియర్ సివిల్ జడ్జి జీఎల్‌వీ ప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. గాంధీ, న్యాయదేవత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐ కార్యాలయంలో సీఐ జే రామకోటయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రామకృష్ణ జాతీయ జెండాలు ఎగురవేశారు. నారాయణ స్కూల్‌లో ఏజీఎం పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో వసంత పంచమి కార్యక్రమం నిర్వహించారు. పాతకమూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు సర్పంచ్ ముచ్చుమారి వెంకటరెడ్డి, ఎంపీటీసీ సోము దుర్గారెడ్డి, శాగం అనసూయ సుబ్బారెడ్డి, బొట్లపాలెం సర్పంచ్ గంధం యల్లమంద ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఏవీ కవిత కళాశాల లోగో ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని వివరించారు.

కురిచేడు మండలంలో...

కురిచేడు: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ నాగూల్‌మీరా, పోలీసుస్టేషనులో ఎస్సై బి.దేవకుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీ భవ్య, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమాలలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, ఎంపీటీసీలు బుల్లం వెంకటనర్సయ్య, ఆవుల లక్ష్మివెంకటరెడ్డి, కానాల శివారెడ్డి, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.

ముండ్లమూరు మండలంలో...

ముండ్లమూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, ఎంపీడీవో కుసుమకుమారి జెండా ఎగురవేసి వందనం చేశారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎల్.సంపత్‌కుమార్ జెండా వందనం చేశారు. ఏపీవో కొండయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లూరు మండలంలో...

తాళ్లూరు: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కేవై కీర్తి, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో తహసీల్దార్ రామ్మోహన్‌రావు, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై ప్రేమ్‌కుమార్, ఎంఆర్సీ వద్ద ఎంఈవో జి.సుబ్బయ్య, పీహెచ్‌సీలో వైద్యాధికారి షేక్ ఖాదర్ మస్తాన్‌బీ, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏవో ప్రసాదరావు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సూపర్‌వైజర్ జ్యోతి, ఏపీఎం దేవరాజ్, ఎంఎల్‌వో మల్లేశ్వరరెడ్డి, సచివాలయాలలో ఈవోఆర్డీ ప్రసన్నకుమార్ జెండాలు ఎగురవేశారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎం.ఎస్.పి.నాగార్జునరెడ్డి, సర్పంచిలు మేకల చార్లెస్ సర్జన్, పీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ కరిముల్లా, ఎంపీటీసీ జీఎస్ ప్రభాకర్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు మండలంలోని అన్ని పంచాయతీలలో సచివాలయాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. తాళ్లూరులోని శ్రీ సరస్వతి హైస్కూల్‌లో విద్యాసంస్థల చైర్మన్ ఏవీ రమణారెడ్డి, ఏబీసీ హైస్కూల్‌లో హెచ్‌ఎం కె.వెంకటేశ్వరరావు, గీతాంజలి, జాహ్నవి, గంగ, ప్రగతి, శారద, అమెరికన్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు జెండాలు ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ప్రగతి హైస్కూల్ కరస్పాండెంట్ కొండ గురవయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు తూర్పుగంగవరంలో భారీ జెండాతో ర్యాలీ నిర్వహించారు.

దొనకొండ మండలంలో...

దొనకొండ: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు జెండాలు ఎగురవేసి వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, ఎంపీడీవో వి.వసంతరావునాయక్, పంచాయతీ, వైకేపీ కార్యాలయాలలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి, కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, ప్రత్యేకాధికారి అరుణ జాతీయ జెండాలు ఎగుర వేశారు. తొలుత గాంధీ, వల్లభాయ్‌పటేల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని గ్రామాల్లోని సచివాలయాల్లో, పాఠశాలల్లో జెండాలు ఎగురవేశారు. కార్యక్రమాలలో ఎంఈవో ఎస్.సాంబశివరావు, జెడ్పీటీసీ ఎం.సుధాకర్, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ గఫార్, ఎంపీటీసీలు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దేశభక్తిని చాటుదాం : ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: మహనీయుల త్యాగాలను మరవకుండా ప్రతి ఒక్కరూ దేశభక్తితో ఉండాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ ఆవరణలో, కమల సీబీఎస్ఈ పాఠశాలలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, కమలా స్కూల్లో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ జెండా ఎగుర వేశారు. బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం చంద్రశేఖరరెడ్డి జెండా ఎగురవేయగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఆయా కార్యక్రమంలో కమిషనర్ గిరికుమార్, వైస్ చైర్మన్లు షేక్.ఇస్మాయిల్, సీహెచ్ అంజమ్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మార్కాపురం: సబ్ కలెక్టర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో సబ్ కలెక్టర్ సేథు మాధవన్, ఏవో ఉమారాణి, సిబ్బంది పాల్గొన్నారు. అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ డాక్టర్ కిశోర్ కుమార్, పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ భీమానాయక్, ఎస్ఐ శశికుమార్, రూరల్ పీఎస్‌లో సుమన్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరుణ, ఎంపీడీఓ చందన, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ డి.శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు.

ఇందిరా ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, ఏవన్ గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ మీర్జా షంషీర్ అలీబేగ్, కిట్స్ కళాశాలలో సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య, ఎస్ఎస్ విద్యా సంస్థల్లో కరస్పాండెంట్ నాదెళ్ల చంద్రమౌళి, ఫౌండర్ నాదెళ్ల సుబ్రమణ్యం జాతీయ జెండా ఎగురవేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకుంట బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పట్టణ ఎస్సై శశికుమార్ పూలమాలలు వేశారు.

పొదిలి రూరల్: స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీకృష్ణ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు డి భాగ్యలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి ఎస్ భార్గవి, పోలీసు స్టేషన్‌లో సీఐ సుధాకర్, విద్యుత్ సబ్ డివిజన్ ఆఫీసులో ఏడీఈ కె శ్రీనివాసరెడ్డి, ఎక్సైజ్ (సెబ్) కార్యాలయంలో సీఐ ఖాజామొహిద్దీన్, ఆర్టీసీ డిపోలో డీఎం జె సుందర్ రావు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ తారావాణి, ఎమ్మార్సీలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ నాగవర ప్రసాద్‌రావు, పొదిలి నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ డానియల్ జోసఫ్, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టరు చక్రవర్తి, ఉప్పలపాడు పీహెచ్‌సీలో డాక్టర్ సుగుణకుమార్, ఉన్నగురువాయపాలెం పశు వైద్యశాలలో డాక్టరు మణిశేఖర్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ జైనులాబ్దిన్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి జాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరించారు. గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు జెండా ఆవిష్కరించారు.

కొనకనమిట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జనార్దన్, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కెవిఆర్‌వి ప్రసాదరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై దీపిక, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ దాంగేషరీఫ్, కొనకనమిట్ల, గొట్లగట్టు ప్రభుత్వ వైద్యశాలల్లో డాక్టర్లు బాలయ్య, అశోక్‌రెడ్డి, పృధ్విరాజ్, పాఠశాలల్లో హెచ్‌ఎంలు, సచివాలయాల్లో స్థానిక ప్రజాప్రతిధులు జెండా ఆవిష్కరించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతీదేవి విగ్రహాన్ని పీఎంసీ చైర్మన్ కడెం అంజిబాబుయాదవ్ ఆవిష్కరించారు. సొంత ఖర్చుతో విగ్రహాన్ని ఏర్పాటు చేయించటం అభినందనీయమని హెచ్‌ఎం రామాంజనేయులు, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు.

తర్లుపాడు: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు, సేవలను స్మరించుకున్నారు. తహసీల్దార్ బి.శ్రీనివాసులు, ఎంపీడీఓ నరసింహులు, ఎస్సై ముక్కంటి, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, ఎంపీటీసీలు వి.అంకమ్మ, అక్బర్‌అలీ, సర్పంచ్ పి.వరాలు, ఉప సర్పంచ్ వెన్నా పెద్ద సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవోదయలో ప్రిన్సిపాల్ ప్రసన్న కుమార్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు రాజ్యపురస్కార్ సర్టిఫికెట్లు అందజేశారు. పీడబ్ల్యూటీ పరీక్షల్లో ఆయా తరగతుల టాపర్లకు బహుమతులు అందజేశారు.

గిద్దలూరు రూరల్ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కడప లక్ష్మి వంశీధరరెడ్డి, ఎంపీడీఓ రంగనాయకులు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రమాదేవి కార్యాలయాల్లో జెండా వందనం నిర్వహించారు.

విగ్రహాల ఏర్పాటు అభినందనీయం



అబ్దుల్‌కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ, జెడ్పీటీసీ

తాళ్లూరు: దేశ నాయకులు, సంఘ సేవకుల సేవలను గుర్తుచేసుకుంటూ వారి విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఇడమకంటి బ్రహ్మారెడ్డి ధార్మికమండలి, సీపీ బ్రౌన్ సేవా సమితి ఆధ్వర్యంలో తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సీపీ బ్రౌన్ సేవా సమితి చైర్మన్ ఐ.లక్ష్మీరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, భారతరత్న మదర్ థెరిస్సా, భారతరత్న అబ్దుల్ కలాంల విగ్రహాలను గురువారం ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర, సీపీ బ్రౌన్ సేవా సమితి అధ్యక్షుడు ఐ.లక్ష్మీరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంఎస్‌పీ నాగార్జునరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఐ.వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో కేవై కీర్తి, తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఎస్సై ప్రేమ్‌కుమార్, వైద్యాధికారి ఖాదర్ మస్తాన్‌బీ, ఎంఈవో జి.సుబ్బయ్య, సర్పంచిలు మేకల చార్లెస్ సర్జన్, వలి, పీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ కరిముల్లా, నిశంకం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

అర్థవీడు(కంభం): వ్యాజ్‌మోల్ తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన గురువారం కాకర్లలో చోటు చేసుకుంది. మండ్లా అంజయ్య గురువారం ఉదయం వ్యాజ్‌మోల్ తాగడంతో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఇటీవల కాకర్లలో జరిగిన ఓ చోరీ కేసులో తనను విచారణ నిమిత్తం పిలిచిన పోలీసులు కొట్టారని క్షతగాత్రుడు ఆరోపించాడు. ఈ విషయమై స్థానిక ఎస్సై వెంకటేశ్వరనాయక్ ను వివరణ కోరగా విచారించామని.. ఎవరినీ కొట్టలేదని తెలిపారు.

నేడు మండల పరిషత్ సమావేశం

యర్రగొండపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు తెలిపారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అధ్యక్షతన జరిగే సమావేశానికి హాజరు కావాలన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు



ప్రశంశ పత్రాన్ని అందుకుంటున్న రాజశేఖరరెడ్డి ,పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శ్రీనివాసరెడ్డి,కానిస్టేబుల్ బ్రహ్మయ్య,అవార్డు అందుకుంటున్న వీఆర్‌ఓ కృష్ణారెడ్డి,ఈఓఆర్డీ మురళీమోహన్ , బేస్తవారిపేట: కలెక్టర్ చేతులమీదుగా అవార్డును అందుకుంటున్న సర్వేయర్ రంగస్వామి,కలెక్టర్, ఎస్పీ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న హోంగార్డు గౌస్ బాషా,కలెక్టర్ నుంచి ప్రసంస పత్రం అందుకుంటున్న గ్రంథపాలకుడు డీవీ సుబ్బారెడ్డి,మార్కాపురం ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మార్కాపురం టౌన్ ఏఎస్సై మునాఫ్,డీఆర్‌డీఏ పీడీ నుంచి ప్రశంస పత్రం అందుకుంటున్న ఏపీఎం పిచ్చయ్య, సీసీ సాయి, అవార్డులు అందుకుంటున్న దర్శి సచివాలయం-1 డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ రాయపూడి ఏడుకొండలు, దర్శి ఎంవీఐ రవి, తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారి బి.రత్నం, దొనకొండ ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రవిచంద్రారెడ్డి, కురిచేడు పీహెచ్‌సీ డాక్టర్ ప్రవీణ్, కానిస్టేబుల్ సాయికృష్ణారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి, దర్శి రూరల్ అసిస్టెంట్ లైన్‌మెన్ కె. శ్రీనివాసరావు, దొనకొండ లైన్‌మెన్ టి.రాజ్‌కుమార్ , పత్రం అందుకుంటున్న అర్ధవీడు హెడ్‌కానిస్టేబుల్ రఫి